


## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం బీజేపీ నాయకుల పట్టు

**ప్రజా జ్యోతి ప్రతినిధి: ఫిబ్రవరి,27,** కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ నాయకులు ముమ్మారి ప్రచారంతో అభ్యర్థులు గెలుపు కోసం పట్టు వట్టారు. గురువారం నాడు నిర్వహించిన పోలింగ్ లో భాగంగా మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో బీజేపీ నాయకులు అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లను వేడుకుంటూ ..ఓట్లు వేసి బీజేపీ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది. మద్నూర్ మండల కేంద్రంలో జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్ లను జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణా తార మద్నూర్ మండల కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ వివరాలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు బీజేపీ నాయకులు మద్నూర్ పాత బస్టాండ్ బైటాయించారు. ఈ నాయకులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎల్లారెడ్డి మండలంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ సెంటర్లో పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ఎల్లారెడ్డి మండలంలో 827 మందికి పట్టభద్రుల ఓటర్లు ఉండగా అందులో 689 మంది పట్టభద్రులు 83.31 శాతంతో తమ ఓట్లను వినియోగించుకున్నారు. అనంతరం 81 మంది ఉపాధ్యాయుల ఓటర్లు ఉండగా అందులో 75 మంది ఉపాధ్యాయులు తమ ఓట్లను వినియోగించుకున్నారని ఎన్నికల ఎన్నికల తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మొదలైన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం ఐదున్నర గంటల వరకు ప్రశాంతంగా ముగిసింది. ఇలాంటి అవచనియమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో కట్టుదిట్టం చేశారు. కాగా పోలింగ్ కేంద్రానికి సమీపంలోని ఆయా పార్టీ నేతలు క్యాంపెయిన్ చేసుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**మొదటి పేజీ తరువాయి...**

తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా పోలీస్ పహారా మధ్య ప్రశాంత వాతావరణంలో పోలింగ్ సెంటర్ అధికారులు ఎన్నికలను నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమై పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగించారు.పోలింగ్ పూర్తయిన అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలంలో ఉపాధ్యాయుల, పట్టభద్రుల పోలింగ్ టోటల్ 84.11% నమోదు జరిగింది. ఉపాధ్యాయుల ఓటు హక్కు కలిగిన 36 ఓటర్ లు 100% వినియోగించారు. పట్టబద్రులు మండల కేంద్రంలో ఓటు హక్కు కలిగిన వారు 508 ఉండగా ఓటు హక్కును 433 మంది వినియోగించుకున్నరు. వీరి శాతం టోటల్ 84.6% నమోదు జరిగింది.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఉదయం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఎన్నికల జరుగుతున్న ప్రాంగణంలో పర్యవేక్షించారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో



ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ప్రిసైడింగ్ ఆఫీసర్, ఎన్నికల అధికారులు, అదేవిధంగా స్థానిక పోలీస్ సిబ్బంది. సహకారంతో, ఔట్సోర్ సిబ్బంది, వైద్య సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, తదితరులు ఈ యొక్క ఎన్నికల సరళి లో ముఖ్య పాత్ర వహించడం జరిగింది.

# మహంతేశ్వర మఠంలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు





**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 27** జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో మహంతేశ్వర మల్లికార్జున స్వామి గురు మఠంలో మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో గురువారం మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.సద్గురు మహంతప్ప , బస్వ లింగప్ప మూర్తులకు శిష్యులు పూజలు చేశారు.బాజా భజంత్రీలు వేద మంత్రాలతో శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవ,ఊరేగింపు పాపేశ్వర మందిరం,ఆంజనేయస్వామి మందిరం దర్శనం చేసుకుని మఠంనకు చేరుకుంది.అనంతరం మఠంలో భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు.మల్లికార్జున శివాచార్యులు కత్ గాంవ్,మహాదేవ్ స్వామి,గుడిమెట్, శివానంద స్వామి చించేలి,మల్లికార్జున స్వామి కౌలాస్ వారు భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమాకాంత్ దేశాయ్, వీరేశం పటేల్,మల్లప్ప పటేల్,వినయ్ పటేల్,కాశీనాథ్ సార్,గంగారాం సార్, భూంశెట్టి పటేల్,వీర్ సంగప్ప దేశాయ్, గూలే రాజప్ప, గూలే బసప్ప,సిందోల్ బసప్ప, బసప్ప స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# శివుడి టెంపుల్‌లో అర్చన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27.** గురువారం కామారెడ్డి పట్టణం ఆరవ వార్డు సరంపల్లి శివాలయం టెంపుల్ లో శివునికి అర్చన చేసి అన్న ప్రసాదము కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ మాట్లాడుతూ ఏ కోరిక కోరిన వెంటనే నెరవేర్చే దేవుడు శివుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విడిసి అధ్యక్షు మామిండ్ల సిద్ధరాములు ఎం.అంజన్ కుమార్ సొసైటీ డైరెక్టర్ రాజు మాజీ మాజీ సర్పంచ్ ముల్కరాజు, మాజీ ఎంపీటీసీ కె.బాలరాజు, పి.శ్రీనివాస్, కె.రాజు, కె.సాయిలు, కె.రాజయ్య, కె.కుమార్ కె.సిద్ధ రాములు కె.రాజారాం,యువకులు ఎమ్.మారుతి ఎ.రంజిత్ ఎన్.శేఖర్ ఎమ్.నందు బి.అరుణ్ ఎ.నరేష్ పి.శ్రీకాంత్ ఎ.హరీష్ ఎస్.రాజు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.